ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది 02.02.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రణాళిక సంఘం అధికారులు ఈరోజు మంత్రివర్గ ఉప సంఘానికి రాష్ట్రంలో జరిగిన కులగణన నివేదికను సమర్పించారు.

2. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు ఘోరంగా దెబ్బతిన్నాయని రైతులు , ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ఆత్మహత్యలు పెరిగాయని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఎక్స్ వేదికగా ఆరోపించారు.

3. తెలంగాణలో రేపటి నుంచి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతాయి.

4. మహిళల అంతర్జాతీయ అండర్ 19 టి20 వరల్డ్ కప్ లో ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో భారత్, దక్షిణాఫ్రికాపై 9 వికెట్ల తేడాతో విజయం సాధించి కప్ ను కైవసం చేసుకుంది.

**REPORT**

రాష్ట్ర ప్రణాళిక సంఘం అధికారులు ఈరోజు మంత్రివర్గ ఉప సంఘానికి రాష్ట్రంలో జరిగిన కులగణన నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి వర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. ఈ సర్వేను 50 రోజులకు పైగా నిర్వహించామని, 3 కోట్ల 54 లక్షల మంది నుండి సమాచారం సేకరించామని కమీషన్ తెలిపింది. మొత్తం 96.9 శాతం గృహాల్లో సర్వేను నిర్వహించినట్లు ఈ సమాచారం ఆధారంగా స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... రాహుల్ గాంధి సూచనల మేరకు ఈ సర్వే సామాజిక న్యాయం కోసం నిర్వహించడం జరిగిందని, ఇది ఒక చారిత్రాత్మక దినంగా పేర్కొన్నారు. ఈ సర్వేలో

96.9 శాతం మంది ప్రజలు పాల్గొన్నారని, అందులో 46 శాతం మంది బీసీ క్యాటగిరికి, 17 శాతం మంది ఎస్సీ క్యాటగిరికి, 10 శాతం మంది ఎస్టీ క్యాటగిరికి చెందిన వారిగా తెలిపారు. ఇలా ఉండగా, ఈ నివేదికపై చర్చించడానికి ఎల్లుండి మంత్రివర్గం సమావేశం జరుగుతుందని, అదే రోజు శాసనసభ ప్రత్యేక సమావేశంలో కూడా ఈ నివేదికపై  స్వల్పకాలిక చర్చ జరుగుతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

**సౌండ్ బైట్ ... ఉత్తమ్ కుమార్ రెడ్డి**

(DESK)

**DHARNA:**

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పట్ల వివక్షను నిరసిస్తూ హైదరాబాద్ లోని ట్యాంకు బండ్ పై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ భారీ ధర్నా నిర్వహిస్తోంది. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ ధర్నాలో పాల్గొంటున్నారు.

**DESK**

**KTR:**

ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు ఘోరంగా దెబ్బతిన్నాయని రైతులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ఆత్మహత్యలు పెరిగాయని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఎక్స్ వేదికగా ఆరోపించారు. చంద్రశేఖరరావు పదేళ్ల కాలంలో తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని ఆ పోస్ట్ లో తెలిపారు. కాంగ్రెస్ ఈ పరిస్థితిని మార్చి వేసి తెలంగాణను ఆత్మహత్యల నేలగా మార్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని అధికార యంత్రాంగం ప్రజలను పీడించే యంత్రాంగమని ఆయన విమర్శించారు. హైడ్రా, మూసీ సుందరీకరణ ప్రాజెక్టుల కారణంగా తెలంగాణలో స్థిరాస్తి రంగం వృద్ధి తిరోగమించిందని ఆయన ఆరోపించారు.

X

**MLA:**

కాంగ్రెస్ శాసనసభ్యుల సమావేశం నిజమేనని, అయితే అది రహస్య సమావేశం కాదని జడ్చర్ల శాసనసభ్యుడు అనిరుధ్ రెడ్డి వివరణ ఇచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల అభివృద్ధిపై మాత్రమే చర్చ జరిగినట్లు తెలిపారు.

PTC

**NOMINATIONS**

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయుల శాసనమండలి స్థానాలకు గాను నామినేషన్ దాఖలు ప్రక్రియ రేపటి నుంచి మొదలు కానుంది. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నల్గొండ జిల్లా కలెక్టర్, నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎన్నికల సంఘం సూచనలను అనుసరించి పలు నోడల్ కమిటీలతో సమావేశాలు నిర్వహించామని, సిబ్బందికి శిక్షణ అందించామని, బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉంచామని తెలిపారు.

(PTC-NLG)

**INTER:**

తెలంగాణలో రేపటి నుంచి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఈ పరీక్షలు రేపటి నుండి ప్రారంభమై ఈనెల 22వ తేది వరకు జరుగుతాయి.  మొత్తం 4 లక్షల 29 వేల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. 2 వేలకు పైగా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థుల ఫోన్లకు కాలేజి లాగిన్ల తో హాల్ టికెట్లను ఇప్పటికే పంపినట్లు అధికారులు తెలిపారు. కాగా, ఈ ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు విడతల్లో జరుగుతాయి. పరీక్షా కేంద్రాల్లో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయడానికి కాలేజి యాజమాన్యాలు అంగీకరించాయని ఇంటర్మీడియేట్ బోర్డ్ అధికారులు తెలియజేశారు.

DESK

**U-19 WC**

మహిళల అంతర్జాతీయ అండర్ 19 టి20 వరల్డ్ కప్ ను భారతజట్టు నిలుపుకుంది. మలేషియాలోని కౌలాలంపూర్ లో వేమాస్ ఓవల్ వద్ద ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో భారత్, దక్షిణాఫ్రికాపై 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. గొంగడి త్రిష అజేయంగా 44 పరుగులు చేయగా, నికి ప్రసాద్ నేతృత్వంలోని భారతజట్టు 12వ ఓవర్లలో 83 పరుగుల లక్ష్యాన్ని చేధించింది. గొంగడి త్రిష ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపిక కాగా, సనికా చాల్కే కూడా 26 అజేయంగా పరుగులు చేసి మ్యాచ్ విజయానికి దోహదపడ్డారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు 82 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ వరల్డ్ కప్ మ్యాచుల్లో మొత్తం 309 పరుగులు సాధించి గొంగడి త్రిష ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా కూడా నిలిచారు.

(NSD)

**TRISHA**

అండర్ 19 భారత మహిళల క్రికెట్ జట్టు వరల్డ్ కప్ లో విజయం సాధించడం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తెలంగాణకు చెందిన బాలిక గొంగిడి త్రిషకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూడా త్రిషకు శుభాకాంక్షలు తెలియజేశారు.

(DESK)

**BIRD WALK:**

ప్రపంచ  చిత్తడి నేల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆసిఫాబాద్ జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో రెండవ బర్డ్ వాక్ ను ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ బర్డ్ వాక్ కార్యక్రమాన్ని జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ కాగజ్ నగర్ ఎఫ్డివో సుశాంత్ సుఖ్ దేవ్, కాగజ్ నగర్ డివిజన్ లోని పెంచికల్ పేట్ రేంజ్ ఆఫీసర్ వేణు గోపాల్ ప్రారంభించారు. కాగజ్ నగర్ రేంజ్ పరిధిలోని కోస్ని, దరిగం తో పాటు పెంచికల్ పేట్ రేంజ్ పరిధిలోని ఎల్లూర చెరువు పరిసర ప్రాంతాల్లో బర్డ్ వాక్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా అటవీ అధికారి తెలియజేశారు. ఈ

కార్యక్రమంలో మొదటి రోజున బర్డ్ వాక్ లో 80 మంది ప్రకృతి ప్రేమికులు, ఫోటోగ్రాఫర్లు, పాల్గొనగా ఆస్ట్రేలియా నుంచి వచ్చిన ఒక మహిళా అచ్చెరువు చెందే ఛాయా చిత్రాలను తీశారు.

PTC, ASFBD

**JAATARA:**

సూర్యాపేట జిల్లాలో రెండేళ్లకు ఒకసారి దురాజ్ పల్లి పెద్దగట్టు శ్రీ లింగతమంతుల జాతర ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈరోజు దిష్టి పూజతో జాతర ప్రారంభమయింది. ఈనెల 16వ తేది నుంచి 20వ తేది వరకు జాతర జరుగుతుంది.

PTC, SRYPT

**BJP**

ఎన్నికలు జరగబోయే మూడు శాసనమండలి స్థానాల్లోనూ బిజెపి అభ్యర్థులే విజయం సాధిస్తారని మాజీ శాసనమండలి సభ్యుడు, ఆ పార్టీ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఇంచార్జ్ ఎన్. రామచందర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపధ్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆయన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇంతకుముందు ఈ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన అభ్యర్థులకు అవకాశం ఇచ్చారని, ఈసారి బిజెపికి ఓటు వేయాలని ఆయన పట్టభద్రులకు, మేధావులకు విజ్ఞప్తి చేశారు.

(PTC-KNR)

**CHILDREN:**

వరంగల్ కమీషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 161 మంది బాల కార్మికులకు జనవరి నెలలో జరిగిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ద్వారా విముక్తి కల్పించినట్లు వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 31 మంది పిల్లలను

గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఆ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్ తెలిపారు.

PTCs/వరంగల్, సిరిసిల్ల



**NOMINATIONS :**

The nomination process for the Warangal-Khammam-Nalgonda Teachers' MLC elections will begin tomorrow. Nalgonda District Collector and Constituency Returning Officer Ila Tripathi confirmed that all necessary arrangements for the nomination process have been made. In accordance with the Election Commission's directives, meetings of various nodal committees were held, staff were trained, and ballot boxes have been kept ready. 05

PTC-NLG

**B J P :**

N Ramchander Rao, Former MLC and BJP in-charge of the legislative council elections expressed hope that Bjp candidates will win all the three legislative council seats. He inaugurated the party office in Karimnagar district headquarters in the backdrop of graduates' and teachers' elections to karimnagar, Nizamabad, Medak and Adilabad legislative councils. He appealed graduates and intellectuals, who had earlier given opportunities to the BRS and the Congress parties to vote BJP candidates this time.

06 PTC-KNR

**REPORT:**

The officials of the State Planning Commission submitted a report to the Cabinet Sub-Committee today regarding the caste census conducted in the state. In this regard, Sub-Committee meeting was held at the Secretariat under the chairmanship of Uttam Kumar Reddy. The Commission stated that caste census was conducted over a period of 50 days, during which data of 3.54 crore people was recorded. It revealed that 96.9% of households were surveyed. Based on this data, reservations for BCs in local body elections will be determined.

07 DESK

**TRISHA:**

Union Minister Kishan Reddy congratulated the Indian Women's Under-19 Cricket Team for winning the Under-19 Cricket World Cup. He specifically congratulated Telangana's Gongadi Trisha, who played a key role in the team's victory. State Minister for Health and Medical Education, Damodar Rajanarsimha, also extended his congratulations to Gongaadi Trisha. 05 DESK

T & U: 23



**U-19 WC :**

India has defended their ICC Under-19 Women's T20 World Cup title, beating South Africa by 9 wickets in the final match at the Bayuemas Oval in Kuala Lumpur, Malaysia. Gongadi Trisha's unbeaten innings of 44 runs helped Niki Prasad led Women in Blue to chase the target of 83 runs in the 12th over. She also got Player of the Match award. Sanika Chalke also contributed with 26 runs and remained not out. Earlier, South Africa got bundled out for just 82 runs. Indian batter Gongadi Trisha emerged as the leading run-getter in this World Cup, scoring 309 runs and became Player of the Tournament.

07 NSD

**WETLANDS DAY:**

Today is World Wetlands Day. The theme for this year is Protecting Wetlands for Our Common Future. It underscores the need for protecting natural habitats for the welfare of all people – so that future generations can continue to benefit from all that wetlands provide. This day serves to highlight the influence and positive production that wetlands have had on the world and brings communities together for the benefit of Mother Nature. This day also raises global awareness of wetlands' significant role not only for people but for the planet. 06 NSD

**G S T :**

Over 1.95 lakh crore rupees in Gross Goods and Services Tax revenue was collected in month of January 2025, witnessing a growth of 12.3 per cent

compared to January 2024. The Central GST collection for the month stood at 36 thousand 77 crore rupees and State GST is at 44 thousand 942 crore rupees.

04 NSD

**ADD REPORT**:

Minister Uttam Kumar Reddy, while speaking on the occasion, said that today is a historic day and that a survey was conducted for social justice as per Rahul Gandhi's wish. He mentioned that a total of 96.9% of people participated in the caste census survey. Among them, 46% belong to the BC category, 17% to the SC category, and 10% to the ST category. Meanwhile cabinet meeting will be held on 4th of the month to discuss the report. On the same day, a brief discussion on the report will take place in a special session of the Assembly. BYTE-UTTAM 07 DESK

**T & U:47**



**I N T E R** :

In Telangana, the Intermediate practical exams will begin tomorrow. A total of 429,000 students are expected to attend the practical exams, which will be held from tomorrow until the 22nd of this month. Over 2,000 exam centres have been set up. Authorities have confirmed that hall tickets have been sent to students' phones, along with college logins. The practical exams will be conducted in two sessions: from 9 am to 12 pm in the morning and from 2 pm to 5 pm in the afternoon. Board officials also mentioned that the college managements have agreed to set up CCTV cameras in the exam centres. 07

DESK

**BIRD WALK** :

On the occasion of World Wetlands Day, the second Bird Walk was inaugurated today in the Asifabad district under the leadership of the Forest Department. The two-day Bird Walk event was launched by Neeraj Kumar, the district Forest Officer, Sushanth Sukdev, the Kagaznagar FDO, and Vengopal, the Penchikalapet Range Officer, in the Kagaznagar division.The district Forest Officer mentioned that the Bird Walk is being conducted around the Kosini and Darigha areas in the Kagaznagar range, as well as near the Elluru pond in the Penchikalapet range. On the first day of the Bird Walk, over 80 nature enthusiasts

and photographers participated, and a woman from Australia captured some stunning photographs. 09 PTC-ASFBD

**H A J** :

Telangana State Haj Committee chairman Syed Gulam Afzal Biyabani said they are making all arrangements for the smooth conduct of the Haj pilgrimage for the aspirants in coordination with the other concerned departments. The Haj Committee organized the fifth training camp for intending pilgrims today at Asifnagar in Hyderabad. During the program, religious scholars explained about the rituals to be performed during the pilgrimage. Committee chairman Syed Gulam Afzal Biyabani asked the Haj pilgrimage aspirants to focus more on learning about various aspects of pilgrimage. Committee official Irfan Shareef spoke about the important logistical arrangements and preparations for the journey. The first batch of Haj pilgrims from Telangana is expected to leave for Saudi Arabia in April end. 10 DESK

T & U: 73



**JAATARA**:

In Suryapet district, the preparations for the Durajpalli Peddagattu Sri Lingathamantula Jatara festival, which takes place once every two years, will begin today with a Dishi Puja. The Jatara will be held from 16th to 20th of this month.

03 PTC-SRYPT

**M L A**:

Congress MLA Anirudh Reddy from Jadcherla clarified that the meeting of Congress MLAs is indeed true and not a secret one. He mentioned that the meeting was held to discuss the development of the constituencies. 03 PTC

**K T R**:

BRS Working President K T Rama Rao lashed out at the Congress government, alleging that all sectors have collapsed during its one-year rule, leading to a surge in suicides among farmers and aspiring entrepreneurs. Through the Twitter (X), KTR claimed that during K Chandrashekar Rao's ten year tenure, Telangana was transformed into Annapurna—a state that contributed significantly to the nation's food production. However, he accused the Congress of reversing this progress, turning Telangana into a land of despair and suicides. KTR further criticised the Congress-led administration, stating that it is not a government of the

people but one that harasses them. He expressed outrage over the alleged decline in Telangana's real estate sector, attributing it to projects like Hydra and Musi cleansing. 10 X

**CHILDREN**:

Warangal Police Commissioner Amber Kishore Jha said that 161 children working in different parts of warangal police commissionerate have been rescued through Operation Smile conducted in January. In Rajanna Sircilla district, 31 children have been identified across district and brought back to their parents, according to district superintendent of police Akhil Mahajan. 05 PTCs

**T & U: 94**

-

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 02nd FEBRUARY 2025**
**ALL INDIA RADIO : HYDERABAD**

**JNR:BSR** **PAGE NO. 05.**

-

## HEAD LINES

01.State Planning Commission officials today submitted report to the Cabinet Sub Committee on Caste census.
02.BRS Working President K T Rama Rao lashed out at the Congress government, alleging that all sectors have collapsed during its one-year rule, leading to a surge in suicides among farmers and aspiring entrepreneurs.
03.Telangana Intermediate practical exams will begin tomorrow.
04.India has defended their ICC Under-19 Women's T20 World Cup title beating South Africa by 9 wickets.

-
-

## O R D E R

REPORT → ADD REPORT ( **WITH TELUGU BYTE**) → K T R →

M L A → BJP → NOMINATIONS →

H A J (URDU) → ////BREAK//// → I N T E R →
UNDER 19-WC → TRISHA → WET LANDS DAY →
BIRD WALK → JAATARA → G S T →
HAJ ( TELUGGU) AND OTHER ITEMS ( IF ANY) →

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 02nd FEBRUARY 2025**
**ALL INDIA RADIO : HYDERABAD**



-

**DHARNA**

A huge dharna of Telangana Congress Party is underway at Tank Bund in Hyderabad in protest against the neglect of Telangana in the Central Budget. TPCC president Mahesh Kumar Goud, several ministers, party leaders and a large number of party workers are participating in the dharna. 04 T&U:98

DESK